


సౌకర్యార్థకరమైన రాత్రులకు విజయం సాధించే వర్గంపై
ఇప్పుడు మీరు పందెం కాయవచ్చు

KURLOPILLO-చక్కటి సౌకర్యమైన దిండ్లు మెడకు, తలకు
ఖచ్చితంగా సరిపోయే మేరకు అదరవు.

KURLOPILLO నిద్రించే ప్రతివ్యక్తి అవసరాలకు సరి పోతుంది
గట్టి అదరవు కోరేవారికి కల్పన దిండ్లు. మెత్తదనం విశేష
సౌకర్యం ఆశించేవారికి డ్రీంఫ్లవర్ దిండ్లు.

KURLOPILLO మానవ సౌకర్యం తన వ్యవహారం నిర్వహింప
జేసినవారినుండి. KURL-ON ఉత్పత్తిదార్లు

**Kurlopillo & Kurl-on®**

**సంపూర్ణ విశ్రాంతియుత రాత్రులకు**

కర్నాటక కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్
మార్కెటింగ్ డివిజన్: ఇండస్ట్రీ హౌస్ 45, ఫెయిర్ ఫీల్డ్ రోడ్,
బెంగళూరు-560001 ఫోన్ : 72710, 70769

MASS/KURL-ON/88

Available with all Kurl-on dealers.
**Area Sales Office:** 3-4-709, Narayanguda,
Hyderabad-500 029. Phone: 234560.
Dealership inquiries welcome from unrepresented areas.


# ఎవరికి ఎవరు?

**ఉద్యోగం...! అందునా ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేయడం ఎంత హేయమో... మాటల్లో చెప్పటం చాలా కష్టం.**

అంతేకాకుండా ఆ చచ్చు పోస్టులో పని చేయడమెంత నీచమో, ఎంత బుద్ధి తక్కువ పనో అర్థమైంది ఆఫీసర్ గురునాథానికి.

సదరు గురునాథం అవమాన భారంతో ఉడికి పోతున్నాడు. కసితో ప్రతీకారం కోసం గోతి పక్క గుంటనక్కలా ఎదురు చూస్తున్నాడు. పై అధికారి ద్వారా తల వంచుకునేలా చివాట్లు తిన్న తర్వాత...

తనకు కేటాయించిన గదిలోకి ప్రవేశిస్తూనే అక్కడ టేబుల్ పక్క అలమారులోని ఫైళ్ళని అక్కడవి ఇక్కడ - ఇక్కడివక్కడ కెలికేస్తున్న ఏ.ఐ. ముకుందరావుపై విరుచుకుపడ్డాడు. తిట్టరాని తిట్లన్నీ తిట్టి తన భారం కొంచెం తగ్గించుకున్నాడు.

తల మునిగేలా చివాట్లు తిన్న ఆ క్రింది ఉద్యోగి వెంటనే తన క్రింద పని చేస్తున్న ఎల్.డి.సి. మురహరిని పిలిపించి ఆ తిట్లన్నీ బదిలీ చేసేశాడు. మురహరికి ఇది పరిపాటైనప్పటికీ అంత చేటు తిట్లు ఎప్పుడూ తినలేదు అయిదేళ్ళ సర్వీసులో.

హెడ్ క్లర్క్ రూమ్‌లోంచి బయటకు వస్తుంటే టక్కు... టక్కు మంటూ హైహీల్స్ చప్పుడు చేసుకుంటూ ఎదురొచ్చిన టైపిస్టు లీలావతిని చూస్తూనే స్టేట్‌మెంట్ పాడుచేసి తనకు తలవంపులు తెచ్చినందుకు తిట్టిన తిట్టు తిట్టకుండా వేడా మడా అరగంట మాటలను తూటాల్లా ఆమె హృదయాన్ని ముక్కలు ముక్కలుగా విరిచేసినట్టు చేసి హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు మురహరి.

ఎదురు తిరిగి మాటకు మాట అనలేక పోయిన టైపిస్టు లీలావతి రోహిణీ కార్తె ఎండలా తనలో తానే మండిపడి పోతోంది. తన చేత కాని తనం మీద మురహరి విసిరిన మాటల తూటాల్లోంచి ఇంకా తేరుకోకముందే అటెండర్ మునయ్య ఎదురయ్యేసరికి మునయ్య మీద విరుచుకు పడింది అపర కాళికలా.

పాపం మునయ్య! ఆ ఆఫీసులో ఎవరికీ ఎదురు తిరగలేని బడుగుజీవి. వడలిపోయిన తోట కూర కాడలా వున్న మొహంతో కల్లు పాకలో రత్తాలందించిన కల్లు ఫుల్‌గా పట్టించి ఆపై త్రేన్చి ఇంటి దారి పట్టాడు.

ఇంటి గడప తొక్కగానే నూకలు తేలేదని నిలదీసి అడుగుతున్న పెళ్ళాన్ని జుట్టు పట్టుకుని నడుం వంచి నాలుగు తగిల్నిచ్చాడు.

ఏమీ చేయలేని రావులమ్మ కళ్ళు తుడుచుకుంటూ, ముక్కు చీదుకుంటూ అరుబయటకు వస్తూ మొగుడ్ని ఫుల్‌గా తాగి తందనాలాడుతున్నందుకు కసితీరా తిట్టుకుంటూ కాళ్ళ చుట్టూ తోకాడిస్తూ తిరుగుతున్న కుక్కను చూసింది.

"ఛీ... యెదవ సంత సావ్వే... దొంగముం..." అని సత్తువ కొద్దీ కాలితో ఓ తాపు డొక్కలో తన్నింది.

సహజంగా మానవునికి లోకువైన కుక్క 'మ్యొ్రో...' మని కుంటు కుంటూ ఆ గుడిసె దరిదాపులు దాటి పారిపోయింది.

ఎవరికి వారు వారి వారి ప్రతాపాలను అలా తీర్చుకున్నారు. ఇంతకీ ఎవరికి ఎవరు లోకువ!

*

—ఉమాదేవి